


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

మంగళవారం | 7 అక్టోబరు 2025 | పేజీలు 8


# 'స్వచ్ఛ ఆంధ్ర' మనందరి బాధ్యత

**పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్య జీవనం - ఘనంగా 'స్వచ్ఛ ఆంధ్ర' అవార్డుల జిల్లా స్థాయి ప్రదానోత్సవం**

**అవార్డు గ్రహీతలను సన్మానించిన ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ రాజాబాబు**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వచ్ఛతను జీవన విధానంగా సమాజం మార్చుకునేందుకు ఉద్యమ స్థాయిలో ముందుకు తీసుకెళ్ళాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల జిల్లా స్థాయి ప్రదానోత్సవం సోమవారం రిమ్స్ ఆడిటోరియంలో జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్‌తో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, మేయర్ గంగాడ సుజాత, మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 17 కేటగిరీలలో రాష్ట్రస్థాయిలో 3, జిల్లా స్థాయిలో 49 అవార్డులు వచ్చినట్లు చెప్పారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ స్వచ్ఛత ఆవశ్యకతను తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాలను చేపట్టిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ఆవిష్కరణతోనే స్వర్ణాంధ్ర ఆవిష్కృతం అవుతుందన్నారు. ఇప్పటికే ప్రతి నెలా మూడో శనివారం వివిధ ఇతివృత్తాలతో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు

మిగతా 8లో



## ప్రజలంటే అంత చులకనా...

'మీకోసం'కు సెల్‌ఫోన్లు చూసుకోవడానికి వచ్చారా?

ప్రజలను మభ్యపెట్టొద్దు.. వాళ్లకు వాస్తవాలు చెప్పండి

పద్ధతి మార్చుకొని సమన్వయంతో పని చేయాలి

ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలి

'మీకోసం'లో అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆగ్రహం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలంటే అంత చులకనా... 'మీకోసం'కు సెల్‌ఫోన్లు చూసుకోవడానికి వచ్చారా.. ప్రజలు సమస్యలు వింటానికి వచ్చారా.. పద్ధతి మార్చుకోని పని చేయండి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలంటూ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన 'మీకోసం'లో అధికారులకు కలెక్టర్ చురకలంటించారు. నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలి. ఆ సమస్య పరిష్కారం కాదనుకుంటే ఆయా అర్జీదారునికి స్పష్టంగా చెప్పాలంటూ అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని 'మీకోసం' సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చినఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, జాన్సన్,

మిగతా 8లో




ప్రజా ఆరోగ్యం, విద్యా, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

సింగిల్ యూస్ ప్లాసిక్ వినియోగం నిషిద్ధం

చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలి

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

## అన్ని శాఖల సమన్వయం అభినందనీయం

సూర్యప్రతినిధి, బాపట్ల

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా క్లాప్ మిత్రులు పనిచేయడం ద్వారానే బాపట్ల జిల్లాకు విరివిగా అవార్డులు లభించాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవం స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. వేడుకల ప్రారంభ సూచికగా జిల్లా కలెక్టర్ జ్యోతిని వెలిగించి, గాంధీజీ చిత్రపటానికి పుష్పమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ప్రజల ఆరోగ్యం, విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. రానున్న మూడు నెలలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కొనసాగుతుందన్నారు. వ్యర్థాలను పద్ధతి ప్రకారం తొలగించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనవరి 25న ప్రారంభమైన స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు సమర్థంగా ముగించుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ప్రతి నెల ఒక అంశాన్ని

మిగతా 8లో

## 8న ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్‌గా రాచగర్ల వెంకట్రావు ప్రమాణస్వీకారం




**మధ్యాహ్నం మినీ స్టేడియం నుంచి ఏ1 వరకు భారీ బైక్ ర్యాలీ**

**మీడియాతో టిడిపి నగర అధ్యక్షులు బండారు మధన్ పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా టిడిపి సీనియర్ నాయకులు రాచగర్ల వెంకట్రావు ఈనెల 8న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెదేపా నగర అధ్యక్షులు బండారు మధన్ తెలియజేశారు. నగర పరిధిలోని ఏ1 కన్వేన్షన్ హాల్లో సాయంత్రం 4 గంటలకు ఈ వేడుకను జరగనున్నట్లు సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. ముందుగా మధ్యాహ్నం నగరంలోని మినీ స్టేడియం

మిగతా 8లో



ఢిల్లోలోని పార్లమెంట్ భవన్‌లో కమిటీ హాలులో గృహ పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో పలు అంశాలపై సమీక్షించిన కమిటీ చైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## టంగ్ ఆఫ్ వార్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ కైవసం



నగరం, మేజర్‌న్యూస్: ఇంటిగ్రేషన్ క్యాంపులతోనే దేశంలోని ఆయా ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఒకేచోట చేరటంవల్ల ఎన్‌సీసీ క్యాడెట్లలో జాతీయ సమైక్యత, సాంస్కృతిక మార్పిడి, నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. సోమవారం కళాశాల బిసీఏ 3వ సంవత్సరం విద్యార్థి జి. కార్తీక్ టంగ్ ఆఫ్ వార్ ఈవెంట్‌లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించినందున కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత నెల 24 నుంచి ఈ నెల 5 వరకు కాకినాడలో నిర్వహించిన స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో కళాశాల బిసీఏ 3వ సంవత్సరం విద్యార్థి జి. కార్తీక్ పాల్గొని టంగ్ ఆఫ్ వార్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించటం సంతోషంగా ఉందని ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్ గోల్డ్ మెడల్ సాధించటంతో కళాశాల పేరును జాతీయ స్థాయిలో నిలిపారని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌గా నంబూరు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌గా భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన నంబూరు నాగభూషణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తెనాలి పట్టణంలోని శబరి ఆశ్రమంలో 2026 సం.నకు జిల్లా గవర్నర్ ఎన్నిక ప్రక్రియను ఎన్నికల అధికారి పువ్వాడ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఎన్నిక కు వెల్లటూరు క్లబ్ కు చెందిన నంబూరు నాగభూషణరావు మరియు గుంటూరు క్లబ్ కు చెందిన మున్నలూరి.గౌరీశంకర్ లు జిల్లా గవర్నర్ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు.సాయంత్రం నామినేషన్ల పరిశీలన అనంతరం ఎన్నికల అధికారులు నంబూరు నాగభూషణరావును వి 217ఏ జిల్లా గవర్నర్ గా ఎన్నికైనట్లు ప్రకటించారు.జిల్లా గవర్నర్ గా ఎన్నికైన నాగభూషణరావును జిల్లాలోని వాసవి క్లబ్ సభ్యులు, మరియు తూనుగుంట్ల శ్రీధర్,బూర్లె చంద్రశేఖర్,బూర్లె సుబ్బారావు, బొలిశెట్టి శ్రీనివాసరావు,బూర్లె రామ ప్రసాదు,చన్నా వెంకట ఉమామహేశ్వర రావు,మనోజ్, మద్దుల రాజారాం తదితరులు నాగభూషణరావుకు అభినందనలు తెలియపరిచారు.



## డిఇఓ పూల్ భాషా పండితులకు పదోన్నతులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: దశాబ్దాల కలను సాకారం చేస్తూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, భాషా బోధకులకు గౌరవం కల్పించాలనే సత్సంకల్పంతో గత తెలుగుదేశం ప్రభుత్వంలో క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 10224 భాషా పండిత పోస్టులన్నింటినీ స్కూల్ అసిస్టెంట్ భాషలుగా ఉన్నతీకరణ చేస్తూ 2018లో ప్రభుత్వ ఉత్తర్వులు 91 విడుదల చేశారు. కానీ, గత ప్రభుత్వంలో కొన్ని ఉపాధ్యాయ సంఘాల నిర్వాకం వల్ల ఎస్జీటిలకు కూడా పదోన్నతులు కల్పించడంతో సుమారు 1200 మందికి పైగా భాషా పండితులు పదోన్నతులు రాక, పనిచేయడానికి తాము నియామకం కాబడిన పోస్టులు లేక గత 6 సంవత్సరాలుగా డిఇఓ పూల్‌లో ఉంటూ అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాలన్నింటినీ పండిత పరిషత్ ఆధ్వర్యంలో మంత్రికి విన్నవించగా విద్యాశాఖ మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి, దసరా కానుకగా విజయదశమి రోజున రాష్ట్రంలోని మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్ర కుమార్, రాష్ట్ర సహాధ్యక్షులు జి.ఎల్.రమేష్ బాబు, డివిజన్ బాధ్యులు విశ్వం, అంజిరెడ్డి, చంద్రశేఖర్, ఇతర పండిత మిత్రులు, మహిళా పండితులు విద్యాశాఖా మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని గోకులం గ్రామంలో సోమవారం ఉదయం నల్లపు సుజాత (35) ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు గ్రామస్తులు తెలిపిన ప్రకారంఎలిగండ్ల ఎస్ఐ కృష్ణ పావని ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్మిత్తం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి అనగాని చొరవతో ఆరోగ్యశ్రీ చెక్కులు మంజూరు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆర్థిక ఇబ్బందులతో ప్రాణాలు పోగొట్టుకోకూడదని దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిధి చెక్కులను త్వరితగతిన మంజూరు చేయించి పేదల పాలిట దైవంగా మారారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 మంది లబ్దిదారులకు మంజూరైన 19 లక్షల 73 వేల 149 రూపాయల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడు తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో నియోజకవర్గంలో ఆరోగ్యప రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు తడితగతిన సీఎం సహాయనిధి అందించడం పట్ల బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ 15 నెలల సుపరిపాలనలో ఒక్క రేపల్లె నియోజక వర్గంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు రూ.16 కోట్ల రూపా యల మేర సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎల్వోసీ పత్రా లను అందించిన ఘనత సంక్షేమ సారథి సీఎం చంద్రబాబు కే సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో నిజాంపట్నం జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, రేపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు జివి నాగేశ్వరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీలు దోహదం



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు ఉపయోగపడతాయని అమృతలూరు సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. సోమవారం మోపర్రు కేంద్రంలో ఈసిసిఈడే కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతినెల 5వ తేదీన ప్రతి అంగన్వాడి కేంద్రం లోనూ తల్లులను సమావేశపరిచి వారి పిల్లల యొక్క పౌష్టికాహార ప్రదర్శనలు పిల్లల ఎత్తు బరువులు చూపించడం జరుగుతుంద న్నారు. పిల్లల వివరాలను తల్లిదండ్రులకు వివరించి అదనపు పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

**అమృతలూరు సెక్టార్ పరిధిలో...**

అమృతలూరు సెక్టార్ పరిధిలో అమృతలూరు అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ నాంచారమ్మ ఆధ్వర్యంలో ఈసీసీఈడే కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ నాంచారమ్మ మాట్లాడుతూ ఈసిసిఈ డే కార్యక్రమాల్లో భాగంగా తల్లులను సమావేశపరచి పిల్లల యొక్క ఎదుగుదల వారి యొక్క పర్యవేక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్వాడి పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు.పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించి తల్లులు వారి బంగారు భవిష్యత్తుకు బాట వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

## దొనకొండలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఏర్పాటు



మార్కాపురం, మేజర్‌న్యూస్: దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరొక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఆత్మనిర్భర భారత్ లక్ష్య సాధనలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లోని దొనకొండలో రూ.1,200 కోట్ల వ్యయంతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తుందని ఇది ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. 1,400 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభమవుతున్న ఈ భారీ ప్రాజెక్ట్ ద్వారా 600 మందికి ప్రత్యక్షంగా, 1,000 మందికి పరోక్షంగా పశ్చిమ ప్రకాశంలో ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణలకు ఇది ఒక ముఖ్యమైన మైలురాయి కానుందని అన్నారు. ఈ యూనిట్ 2028 నాటికి పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిం చనుంది. ఇది దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుందని అన్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధన దిశగా పటిష్ఠ అడుగులు వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం దేశ గర్వకారణమని ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అంబేద్కర్ విగ్రహాలను కొంత మంది వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పు అంటించి ధ్వంసం చేస్తూ దళితుల మనోభావాలను కించపరిచేలా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సి సెల్ జాయింట్ సెక్రటరీ,పుల్లలచెరువు మండల దళిత నాయకుడు లింగంగుంట్ల రాములు డిమాండ్ చేశారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.నాలుగు రోజుల క్రితం చిత్తూరు జిల్లా దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నిప్పు అంటించిన ఘటనకు నిరసనగా దళిత నాయకుల ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద లింగంగుంట్ల రాములు అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇలాంటి దుర్మర్గమైన ఘటన జరిగినా, ప్రభుత్వంలో స్పందనలేదని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని ఎంతటివారైనా రాజకీయాలకు అతీతంగా కఠినంగా శిక్షించాలని కోరారు.



## పఠాన్ అమీరుల్లా ఖాన్ మృతికి అన్నా ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణ సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ కౌన్సిలర్, ప్రస్తుత మున్సిపల్ కో–అప్షన్ సభ్యులు అమీరుల్లా ఖాన్(62) గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు అమీరుల్లా ఖాన్ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.



## స్నేహహస్తం ఉచిత భోజన వసతి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, మరియు పేద ప్రజలకు మా వంతు సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్, మోహన్ కుమార్, సందీప్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు: హైవే ఏఈ సుమన్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి అనుసంధానంగా మైదుకూరు సింగరాయకొండ 167బి జాతీయరహదారికి కలుపుతూ సిఎస్ పురం పట్టణంలో నిర్మించనున్న రహదారి, సైడుకాలువల విస్తరణకు నిధులు మంజూరు అయినట్లు త్వరలోనే పట్టణంలో రహదారి నిర్మాణం డ్రైనేజి కాలువల విస్తరణ నిర్మాణపనులు చేపట్టనున్నట్లు జాతీయరహదారుల విభాగం ఎఇ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ పట్టణానికి సమీపంలో డిజిపేట వెళ్లేమార్గం జాతీయ రహదారి జంక్షన్ నుండి పామూరు వెళ్లే రహదారి కరెంట్ ఆఫీసు సమీపంలోని జాతీయరహదారి జంక్షన్ వరకు బిటి,సిమెంట్ రహదారి నిర్మాణం చేపడతామని అదేవిధంగా డ్రైనేజీల విస్తరణ స్లాబుల నిర్మాణం చేపట్టనున్నట్లు అందుకు సంభందించిన సర్వేపూర్తచేసి నిధులు కూడా మంజూరు అయినట్లు త్వరలో గుత్తేదారులకు ఒప్పందం చేసుకుని పనులు ప్రారంభిస్తామని ఎఇ సుమన్ తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను శిక్షించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లా, జీడి నెల్లూరు వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం చుట్టూ పెట్రోల్ పోసి నిప్పు పెట్టడాన్ని దళిత ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సోమవారం దళిత ప్రజా సంఘాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఒక పిరికి పంద చర్య అని అన్నారు. ఇది కేవలం విగ్రహంపై దాడి కాదు, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ఉన్న అంకితభావంపై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ ఘటనపై తక్షణం స్పందించి, బాధ్యులను గుర్తించి మరలా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిపిఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాలగురవయ్య,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, పూలే సేవా సమితి నాయకులు దేవపూరి వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది చింతగుంట్ల కిషోర్, ఉపాధ్యాయులు సుబ్బారావు, మాలలు జేఏసీ నాయకులు కొటికల బాలబాదుర్ల, కోమిటిగుంట్ల బాబురావు, స్వర్ణ యానది, ఉపాధ్యాయులు రాములు, కుదారి కొండయ్య,జొన్నలగడ్డ చిన్న వెంకటయ్య, ధర్మేంద్ర, దమ్ము శ్రీనివాసులు, మధు, కొటికల అంజి, నూక తోటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## లతా హాస్పిటల్ సేవా ట్రస్ట్ నిరుపేదలకు ఆర్థిక సహాయం



చీరాల, మేజర్ న్యూస్: చీరాల లతా హాస్పిటల్ వారి సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో ఆర్థిక ఇబ్బందితో చదువుకోలేని నిరు పేదలకు డాక్టర్ రాజ కుమార్ సోమ వారం రూ. 15వేలు ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజకుమార్ మాట్లా డుతూ సేవా ట్రస్ట్ ద్వారా చీరాలలో అనేక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. వైద్య వృత్తితో పాటు సామాజిక సేవ చేయాలనే దృక్పథంతో సేవా ట్రస్ట్ నెలకొల్పి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామ న్నారు. తోటి వారికి సాయపడడంలో నిజమైన సంతృప్తి ఉందని చెప్పారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు అందజేస్తామని అన్నారు. నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న అంగన్వాడి టీచర్




కనిగిరి, మేజర్‌న్యూస్: స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రకాశం జిల్లా స్థాయిలో సోమ వారం ఒంగోలు పట్టణంలోని రిమ్స్ ఆడిటోరియం నందు జిల్లా కలెక్టర్ రాజాబాబు అధ్యక్షతన నిర్వహించిన 'స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్-2025'లో కనిగిరి మున్సిపాలిటీ నందు ఉత్తమ ప్రతిభ చూపిన అంగన్వాడి టీచర్ పెన్నా రజని జిల్లా స్థాయి అవార్డును అందుకుంది.అంగన్వాడి టీచర్ పెన్నా రజనికి జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు,జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ యస్.సువర్ణలు స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందజేశారు. తోటి అంగన్వాడి టీచర్లు సహకారం, సెక్టార్ సూపర్ వైజర్, కనిగిరి సి.డి.పి.ఓ, పిడి మార్గదర్శకత్వంతోనే ఈ విజయాన్ని సాధించానని అంగన్వాడి టీచర్ తెలిపారు. ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లు, సూపర్ వైజర్లు అవార్డు స్వీకరించిన అంగన్వాడి టీచర్‌ను అభినందించారు.

# దండుబాట డ్రైన్‌కు సిమెంటు మూతలు అమర్చాలి: షేక్ జిలాని



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలో పడమర వైపు ఉన్న దండుబాట మురుగునీరు ప్రధాన డ్రైన్‌కు సిమెంటు మూతలు అమర్చాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం దండుబాట ప్రాంతంలో డ్రైను పరిస్థితిని మీడియాకు వివరించారు. సందర్భంగా జిలాని మాట్లాడుతూ అత్యంత లోతు వెడల్పు ఉన్న ఈ ప్రధాన మురుగు డ్రైను 23వ వార్డు నుంచి కారంచేడు రోడ్డులోని గిడ్డంగుల వరకు ఉందని చెప్పారు. అయితే ఈ డ్రైన్‌కు కొంత భాగంలో మూతలు అమర్చి మరికొంత భాగాన్ని వదిలేయడంతో ప్రతిరోజూ ప్రమాదాలు జరుగు తున్నాయన్నారు. డ్రైను వెంబడి పిచ్చి మొక్కలు వ్యర్థాలు ఉండడంతో అసలు కాలువ కనపడక ఇటీవల కాలంలో ఓ కారు డ్రైవ్‌లో పడటంతో యువకులకు గాయాలయ్యాయని, అదేవిధంగా వారం రోజుల కిందట మరొక జొలోరో వాహనం కాలవలో పడిందన్నారు.అంతేకాకుండా మురుగు డ్రైనులో వ్యర్థాలు పేరుకుపోవడంతో వర్షం పడిన ప్రతిసారి ఇళ్లల్లోకి మురుగునీరు చేరుతుందని దీంతో చుట్టుపక్కల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మురుగు డ్రైనుపై సిమెంట్ మూతలు అమర్చాలన్నారు. కార్యక్రమం లో శ్రీనివాసరావు, రాంబాబు, రహీం తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన వ్యక్తిని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన చీరాల శక్తి టీం బృందం

చీరాల, మేజర్‌న్యూస్: తప్పిపోయిన ఓ వృద్ధుడిని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చి చీరాల శక్తి టీం పోలీసులు మానవత్వం చాటారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో శక్తి టీమయ్యకు ఎస్సై హరిబాబు వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లా చిలుకూరుకు చెందిన పఠాన్ బాషా 7 ఏళ్ల క్రితం ఇంటి నుంచి తప్పిపోయి మతిస్థిమితం సరిగ్గా లేక చీరాల, బాపట్ల ప్రాంతాల్లో ఉంటు న్నారు. కొన్నిరోజులుగా చీరాల ప్రభుత్వ వైద్యశాల వద్ద వృద్ధుడు పడుతున్న ఇబ్బందులను చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో శక్తి టీమ్ బృందం వృద్ధుడు వద్దకు చేరు కొని విచారించి ఎట్టకేలకు అతని బంధువుల ఆచూకీ పోలీసులు సేకరించారు. ఈ క్రమంలో సోమవారం చీరాల ప్రభుత్వ వైద్యశాల వద్ద భార్య కరిముల్లా, ఆమె బంధువులను పిలిపించి పఠాన్ భాషాను శక్తి టీం ఎస్సై హరిబాబు సమక్షంలో అప్పగించారు. సందర్భంగా కుటుంబ సభ్యులు శక్తిటీం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కానిస్టేబుల్ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్లలో పోలీసులు తనిఖీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరావు ఉత్తర్వుల మేరకు బాపట్ల పట్టణంలో టౌన్ ఎస్‌హెచ్‌వో రాంబాబు ఆధ్వ ర్యంలో రాంగ్ పార్కింగ్ చేసిన వెహికల్స్‌పై స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి చేశారు. ఎన్ఫోర్స్‌మెంట్ వర్క్ కండక్ట్ చేయడం జరిగింది. రూల్స్ అతిక్రమించిన వాహనాలపై జరిమానా విధించారు. తనిఖీల్లో ఎస్ఐ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 7వ తేదీ మంగళ వారం 33కె.వి లైన్ ఉప్పలపాడు నుండి మర్రిచెట్లపాలెం వరకు పి ఎం ఐ వర్క్ జరుగును. కావున ఉదయం 8.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00గంటల వరకు ఆర్.ఎల్.పురం సబ్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ కు అనగా ఆర్. ఎల్.పురం పరిశ్రమలకు మరియు గృహ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ, చీమకుర్తి,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.




## చెస్ క్రీడాకారునికి లయన్స్ క్లబ్ రూ.20 వేలు ఆర్థిక సహాయం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఒంగోలులోని పివిఆర్ గర్ల్స్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఆముక్త మాల్యద అను పాప 13సంవత్సరాల లోపు విభాగంలో చదరంగం గేమ్‌లో ఇండియాలో మొదటి స్థానంలోనూ ప్రపంచంలో ఏడవ స్థానంలోనూ ఉన్నది. ఈ పాప హంగేరీలో ఈనెల 14 నుంచి నవంబర్ 26వ తేదీ వరకు జరిగే చెస్ వరల్డ్ టోర్నమెంట్ గేమ్‌లో ఆడుటకు ఇండియా నుంచి బయలుదేరి వెళుతోంది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ వారు ఈ క్రీడాకారిణికి రూ 20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ పాపకి ఆర్థిక సహాయం కింద 20,000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షులు పార్థసారథి సెక్రటరీ స్వామి కోశాధికారి నందకుమార్, క్లబ్బు ఫౌండర్ కూరపాటి రమేష్ పూర్వ అధ్యక్షులు తమ్మన ఆంజనేయులు, పల్లపు సుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ మిరియాల కృష్ణమూర్తి, రాచమల్లు గోపి కిషోర్, సహాయ కార్యదర్శి బియ్యపు విజయ్‌కుమార్, తుమ్మపూడి పాండురంగారావు, కిషోర్, పాల్గొనున్నారు.

## సిద్ధి వినాయకుని సన్నిధిలో టీడీపీనేత సర్పంచ్ బత్తుల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక పంచాయతీ సర్పంచ్, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల కృష్ణకుమారి రమణయ్య ముంబై నగరంలోని ప్రసిద్ధిగాంచిన సిద్ధి వినాయకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సిద్ధివినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసా దాలు స్వీకరించారు. అనంతరం రేగుల చెలక పంచాయతీ రెవెన్యూ ప్రజల సమస్యలు సిద్ధివునాయకుని ఆశీస్సులతో పరిష్కారమై ప్రజలు ప్రశాంతంగా ఉండాలని అదేవిధంగా కూటమి ప్రభుత్వం మరింత సంక్షేమం అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సిద్ధి వినాయకస్వామిని ప్రార్థించినట్లు సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య తెలిపారు.

## వివాహ వేడుకల్లో కృష్ణ కిశోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రశాంత్ నగర్‌లో ఉంటున్న బాదం వెంకట రమేష్, బాదం ప్రవీణ కుమార్తె వివాహ మహోత్సవ సంద ర్భంగా వారి నివాసంనందు వేడుకలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల క్రిష్ణ కిశోర్‌రెడ్డి పాల్గొని బాదం కృష్ణప్రియని ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ రెడ్డి కాశిరెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోడి ఓబుల్ రెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు షేక్ శహన్షా వలి, 2వ వార్డ్ కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, 11వ వార్డ్ లోక్కు రమేష్, బిల్లా రమేష్, మండ్ల శ్రీనివాసులు, బోయిల్ల కిషోర్, గుర్రం దానియేలు, జిల్లెల సంపత్ కుమార్ రెడ్డి, మునులపాటి బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ కోసం ఉపాధి కూలీల పరుగులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్ : జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఉపాధి కూలీలు ఈ కేవైసీ చేయించుకోవడం తప్పనిసరి కావడంతో గ్రామాలలో ఈ కేవైసీ చేయించుకునేందుకు ఉపాధి కూలీలు సచివాలయాలకు ఫీల్డ్ అసిస్టెంట్ల వద్దకు బారులు తీరుతున్నారు జాబ్ కార్డు లో ఉన్న ప్రతి ఒక్కరూ ఇకవైసీ కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేయడంతో గ్రామాలలో ఉపాధి కూలీలు ఈ కేవైసీ చేయించుకోవడంలో పోటీ పడుతున్నారు కొండ్రుగు కొమ్మలపాడు మక్కెన వారి పాలెం తదితర గ్రామాలలో ఈ కేవైసీ చేయించుకోవడంలో ముందంజలో ఉన్నారు.

# జిఎస్టీ తగ్గింపుతో వినియోగదారులకు వెసులుబాటు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జీఎస్టీ 2.0 తగ్గింపుతో వినియోగదాలకు పలు ప్రయోజనాలతో కూడిన వెసులుబాటు కల్పించినట్లు అవుతున్నదని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు రథం సెంటర్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు"సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్"పేరుతో సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్ష వహించారు. సదస్సుకు రైతులు మహిళలు యువత వ్యాపారులు తిరు వ్యాపారులు పలు దుకాణదారులు హాజరుకాగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీఎస్టీ 2.0 ద్వారా లభించే పన్ను సదుపాయాలు, వ్యాపార సౌలభ్యం,పారదర్శకత, ఆర్థిక లాభాలు,వంటి అంశాలను సవివరంగా సమితులకు వివరించారు. రోజువారి ఉపయోగించే పలు వస్తువులపై జిఎస్టి రద్దు చేయడం జరిగిందని,కొన్ని వస్తువులకు ఐదు శాతం జీఎస్టీ ఉన్నదని ప్రస్తుతం ప్రధానంగా రెండు పన్ను స్లాబులు మాత్రమే అమలులో ఉంటాయన్నారు.పేద మధ్యతరగతి వర్గాలకు సోఫా గిఫ్ట్ గా ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ ని సంస్కరించి ఒదన్నారు.ప్రతి కుటుంబానికి 15 వేల వరకు ఆదా జరుగుతుందని,వ్యాపారులకు అమ్మకాలు పెరుగుదల





ఉంటుందన్నారు.డబల్ ఇంజన్ సర్కార్ వల్ల ఏపీలో డబుల్ బెనిఫిట్స్..సూపర్ సిక్స్, మరియు జీఎస్టీ 2.0 అని ఎమ్మెల్యే తెలిపారు. వృద్ధులకు పింఛన్ మొదటగా అందించింది తెలుగుదేశం ప్రభుత్వమేనని,తిరిగి రూ 4,000 అందిస్తున్నది టిడిపి ప్రభుత్వమేనని ఆయన అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి వంచన చేశార న్నారు.నేడు రైతులకు, చేనేత వర్గాల వారికి జీఎస్టీ సంస్కర ణలతో అనేక ఉపయోగాలు ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొ న్నారు.అనంతరం తోనుగుంట్ల సాయిబాబాతో మరియు పార్టీ నాయకులతో కలసి సభా వేదిక వద్ద నుండి చావలి బస్టాండ్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణ దారులకు ఎమ్మెల్యే ఆనందబాబు కరపత్రాలు అందించి వారికి జీఎస్టీ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,వేమూరు జనసేన పార్టీ సమన్వయకర్త ఊస రాజేష్,మండల పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు,తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,మండల మాజీ వైస్ ఎంపీపీ ఎడ్ల జయశాలరావు, భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ పరుచూరి రమేష్ బాబు,భట్టిప్రోలు సాగునీటి వినియోగ దారుల సంఘం ఉపాధ్యక్షులు డొక్కు శ్రీనివాసరావు, ఆది న బసవ పున్నయ్య,యార్లగడ్డ పాండురంగారావు, డొక్కు పెద్ద శ్రీనివాసరావు,ఆడిన తాండవ కృష్ణ, కనపర్తి రమేష్ పలువురు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి పార్టీల నాయకులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతిరావు పూలె బీసి బాలికల హాస్టల్‌లో ల్యాబ్, ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే




ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఆధునిక వసతులతో ల్యాబ్ ,స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదల చదువు మధ్యలో ఆగిపోకుండా ఉండేలా విద్యాభివృద్ధికోసం తల్లికి వందనం ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీను మాస్టర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే కందుల

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు మండ్ల శ్రీనివాసులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకొన్న విషయం అందరికీ తెలిసిందే. నిన్న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, ఎం.శ్రీనివాసులుని శాలువ పూలమాలాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు, మార్కాపురం జనసేన పార్టీ అధ్యక్షులు ఇమ్మడి కాశీనాథ్, యు.టీ.ఎఫ్ జిల్లా నాయకులు ఒద్దుల వీరారెడ్డి, దోర్నాల ఉపాధ్యాయులు ఎం.నాగేశ్వరావు, మందగిరి వర్ధన్, కాశి రాములు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

## మండల స్థాయి గేమ్స్ పోటీల నిర్వాహణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు అదేవిధంగా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల మండల స్థాయి స్కూలు గేమ్స్ పోటీలు ఈనెల 9, 10 తేదీల్లో మండలంలోని డిజిపేట జిలా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగునని పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు పి.యం.రసూల్, సిబ్బంది తెలిపారు. మండల స్థాయి స్కూలు గేమ్స్ పోటీలు ఎంపికలు అండర్ 14, 17 బాలుర బాలికల విభాగంలో జరుగునట్లు అదేవిధంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటలు మాత్రమే నిర్వహిస్తారని మండలంలోని పాఠశాలలను రిజిస్ట్రేషన్ చేయించుకుని స్కూలుగేమ్స్ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని రిజిస్ట్రేషన్ కొరకు 8309805143 ఫోన్ నెంబరును సంప్రదించగలరని ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు.






# కూటమి పాలనలోనే సంక్షేమాభివృద్ధి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సోమవారం మార్కాపురం పట్టణంలోని 14వ వార్డులో కొండారెడ్డి కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ గురించి వివరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని పెన్షన్ 4000 రూపాయలు, మూడు గ్యాస్ సిలిండర్లు వంటి సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందుతుందని ముఖ్యంగా యువతకు ఈ సంవత్సర కాలంలోనే నాలుగు లక్షల 75 వేల ఉద్యోగాలు కల్పించామని రాబోయే నాలుగు సంవత్సరాలలో మాట ఇచ్చినట్టు మిగతా 17 లక్షల ఉద్యోగాలు యువత కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో మార్కాపురం ప్రత్యేక జిల్లా వస్తుందని, మెడికల్ కాలేజీలు కూడా వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, మార్కాపురంనకు త్వరలోనే ఒక మినీ మిర్చి యార్డు వస్తుందని తద్వారా ప్రతి కుటుంబం సంతోషంగా ఉంటుందని అన్నారు. ఇక ఈ వార్డులో ఉన్న గంజాయి బ్యాచ్ ఆగడాలు ఇక సాగవని, ప్రజలు విద్యుత్ సమస్య గురించి తన దృష్టికి తీసుకువచ్చారని ఇప్పటికిప్పుడే విద్యుత్ అధికారులు ఈ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. ఈ జీఎస్టీ తగ్గింపుతో నిత్యవసర వస్తువులు, వ్యవసాయ పనిముట్లు, బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ద్విచక్ర వాహనాలు తదితర వస్తువుల ధరలు తగ్గింపుతో ప్రతి కుటుంబానికి దాదాపు 5 వేల నుండి పదివేల రూపాయలు ఆదాయం పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కూటమి నాయకులు, 14వ వార్డు కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో విజయపథంలో నడుద్దాం కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా క్లాప్ మిత్రులు పనిచేయడం ద్వారానే బాపట్ల జిల్లాకు విరివిగా అవార్డులు లభించాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర-





స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవం స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. వేడుకల ప్రారంభ సూచికగా జిల్లా కలెక్టర్ జ్యోతిని వెలిగించి, గాంధీజీ చిత్రపటానికి పుష్పమాలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ప్రజల ఆరోగ్యం, విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. రానున్న మూడు నెలలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కొనసాగుతుందన్నారు. వ్యర్థాలను పద్ధతి ప్రకారం తొలగించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెత్త సంపద కేంద్రాలుసమర్థంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ.నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనవరి 25వ తేదీన ప్రారంభమైన స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు సమర్థంగా ముగించుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ప్రతి నెల ఒక అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని లక్ష్యాల సాధన దిశగా ముందుకు వెళ్లామన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, డిపిఓ ప్రభాకర్ రావు, వివిధశాఖల జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.



## గృహప్రవేశ వేడుకలో శిద్దా సుధీర్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉల్ల గల్లు గ్రామంలో జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్ర మంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు యు వ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఊళ్ళగల్లు గ్రామానికి చెందిన వాతల సుబ్బారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సుధీర్ కుమార్ పాల్గొన్నారు. సత్యనారాయణ స్వామికి సుధీర్ కుమార్ పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. సుధీర్‌ను సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.



## ఎన్‌సిసి, ఆర్‌డిసి క్యాంపు పోటీలలో పేస్ విద్యార్థికి బంగారు పతకం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాలలో తృతీయ సంవత్సరం సి.ఎమ్.ఈ విభాగం చదువుతున్న సుకుమార్, 34(ఎ) ఎన్‌సిసి బేటాలియన్ నిర్వహించిన ఆర్‌డిసి పోటీలు సెప్టెంబర్ 24 తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరుకు గుంటూరు దగ్గర లాయోలా కాలేజీలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో దాదాపు 350 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. అందులో సుకుమార్ అద్భుతమైన ప్రతిభను కనపరిచి ఈ పోటీలలో బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాలలో ఎన్‌సిసి స్టూడెంట్ సుకుమార్‌కు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ బంగారు పతకం సాధించిన విద్యార్థిని అభినందించి కొనియాడారు. ఈ సభలో కళాశాల ప్రిన్సి పాల్ డా.జీ.వి.కె.మూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి. కోటిరెడ్డి, డీన్ ఆఫ్ ఆకాడమిక్స్ డా.సి.వి.సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్ డా.ఆర్.వీరాంజినేయులు, కళాశాల ఏ.ఓ ఎం.రమణబాబు, డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ కె.రూపాకేశ్, కళాశాల సి.ఈ.బాబు, కళాశాల ఎన్‌సిసి సిటిఓ డి.వసంత్ పాల్గొని సభను విజయ వంతం చేశారు.

# భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలో ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన కీలక ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పెండింగ్ సమస్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సోమవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో రొంపేరు కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణ, గుంటూరు కాలువ ఆధునికీకరణ, పట్టణాల్లో మలినజల శుద్ధి కేంద్రాల ఏర్పాటు, రిన్యూవబుల్ ఎనర్జీ మాన్యుఫాక్చరింగ్ జోన్, అలాగే జాతీయ రహదారుల పనులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తవాలంటే భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడావుకాలంలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, భూసేకరణ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులకు ఆదేశం

**జిల్లా పోలీసు 'మీకోసం'లో 66 ఫిర్యాదులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుని బాధితులకు త్వరిత న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం'కు 66 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ ఫిర్యాదుదారుల తో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగ, ఆన్‌లైన్ మోసాలు, భూ వివాదాలు, ఇతర అంశాలకు సంబంధించిన



ఫిర్యాదులను ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్న వించారు. వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించి చట్టపరంగా త్వరితగతిన న్యాయం అందిస్తామని ఎస్పీ భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, పామూరు సీఐ బీమానాయక్, కంభం సీఐ మల్లికార్జున ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలసదన్‌కు ఇద్దరు బాలికలు తరలింపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సమక్షంలో ఇద్దరు బాలికలను ఆశ్రమం నిమిత్తం ఒంగోలు బాల సదన్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే... తాళ్లూరు మండలం దారంవారి పాలెం గ్రామానికి చెందిన నాగులూరి పౌలు, సుభాషిణిలు పాముల కులమునకు చెందిన వీరు ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ ద్వారా జీవనం చేస్తున్నారు. వీరికి ఆరుగురు సంతానం అందులో ఇద్దరు మైనర్ బాలికలు అయిన నాగులూరి ఆదర్శ (11) నాగులూరి మేఘన (9) రెండు సంవత్సరాల క్రితం ఆర్థిక ఇబ్బందులు కారణంగా నెల్లూరు జిల్లా తేట్టు గ్రామానికి ప్రసాద్ అనే బాతు యజమాని వద్దకు బాతుల పెంపకం కొరకు పంపించారు. యజమాని వద్ద తీసుకున్న అప్పు కూడా తీరిపోయినను వారిని పంపమని తల్లిదండ్రులు కోరినా వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎక్కడో ఉన్నది కూడా తెలియజేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేశారు. అధికారులకు ఫిర్యాదు చేయగా వారు విషయమును గుర్తించి కాకినాడ ప్రాంతంలో నిర్బంధించారని తెలుసుకొని ఇద్దరు ఆడపిల్లలను అక్కడ నుండి నెల్లూరు జిల్లాకు తరలించినట్లు పోలీస్ శాఖ వారు తెలియజేశారు. యస్. సువర్ణ, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి, ఒంగోలు ప్రకాశం జిల్లా వారు దినేష్ కుమారు, జిల్లా బాలల సరక్షణ అధికారి ఒంగోలు, ప్రకాశం జిల్లా వారు పై సమాచారం అందిన వెంటనే నాగులూరి ఆదర్శ (11) నాగులూరి మేఘన (9)ను నెల్లూరు జిల్లా నందు రేస్క్యూ చేసి వారిని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ముందు హాజరుపరిచారు. అనంతరం జిల్లా బాలల సంక్షేమ కమిటి ఒంగోలు, ప్రకాశం జిల్లా వారికీ సమాచారం తెలియజేసి పిల్లలను ఒంగోలు, బాల సదనం నందు రక్షణ, సంరక్షణ నిమిత్తం ఆశ్రయం కల్పించారు.

# స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్




కనిగిరి, మేజర్‌న్యూస్: స్వచ్ఛ భారత్ మిషన్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రకాశం జిల్లా స్థాయిలో సోమవారం ఒంగోలు పట్టణంలోని రిమ్స్ ఆడిటోరియం నందు జిల్లా కలెక్టర్ రాజా బాబు అధ్యక్షతన నిర్వహించిన 'స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్-2025'లో కనిగిరి మున్సిపాలిటీ ఉత్తమ పరిశుభ్రతా కార్యక్రమాల అమలులో విశిష్ట ప్రతిభ చూపి జిల్లా స్థాయి అవార్డును అందుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌కు జిల్లా కలెక్టర్ రాజా బాబు ఒంగోలు శాసన సభ్యులు దామాచర్ల జనార్ధనరావు, ఉడా చైర్మన్ రియాజ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత లు స్వచ్ఛ ఆంధ్ర అవార్డుని అందజేశారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సహకారం,మున్సిపల్ సిబ్బంది కృషి,స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రజా ప్రతినిధులు పరిశుభ్రతా కార్యక్రమాల పట్ల నిబద్ధత వల్ల ఈ విజయాన్ని సాధించామని అన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్త వేరు వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, క్రమం తప్పకుండా శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించడం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగాం. కనిగిరి మున్సి పాలిటీని రాష్ట్రంలోనే పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పిల్లి కృష్ణ మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ మాణిక్యారావు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, దేవకి సత్యవతి, మున్సిపాల్ కో ఆప్షన్ గూడూరు అబ్రహం లింకన్, శానిటేరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్‌బాబు, అధికా రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి మున్సిపాలిటీకి జిల్లాస్థాయి అవార్డు



చీమకుర్తి, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర జిల్లా స్థాయి అవార్డులను ప్రకటించడం జరిగినది ఈ యొక్క జిల్లా స్థాయి అవార్డులో చీమకుర్తి పురపాలక సంఘమునకు చెందిన పబ్లిక్ హెల్త్ శానిటేషన్ వర్కర్స్ కడియం సుబ్బరత్నంకు జిల్లాస్థాయి స్వచ్ఛ వారియర్ అవార్డును జిల్లా కలెక్టర్ మరియు ఒంగోలు శాసన సభ్యుల చేతుల మీదుగా అందుకోవటం జరిగినది ఈ కార్యక్రమంలో చీమకుర్తి పురపాలక సంఘ కమిషనర్ వై రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిఎస్టీ 2.0పై అవగాహన




ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జీవీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్.సుధారాణి అధ్య క్షతన జిఎస్టి 2.0 సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ గురించి సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత జీఎస్టీ సంస్క రణల వల్ల మధ్యత రగతి ప్రజలు చాలా ప్రయోజనం పొందుతున్నారని, విద్యార్థులు ప్రస్తుత జీఎస్టీ స్లాబ్స్ గురించి అవగాహన కలిగి ఉండి వస్తు సేవల కొనుగోలు సమయంలో బిల్లింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె చెప్పారు వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఎస్.హరిత ప్రస్తుత జిఎస్టి 2.0వల్ల చాలా వస్తువులు జీరో టాక్స్ పరిధిలోకి వచ్చాయని వైద్య ఆరోగ్య పరికరాలు, ఔషధాల పైన జిఎస్టి తగ్గించారని, పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సా హకాలు కల్పించేలా చాలా సంస్క రణలు తీసుకొని వచ్చారని తెలిపారు. కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సి. హెచ్.మాణిక్య రావు మాట్లాడుతూ బీమా ప్రీమియం విషయంలో జిఎస్టి మినహాయింపును స్వాగతించవలసిన విషయమని, కళాశాల నందు క్యూఆర్ కోడ్ ద్వారా పోస్టర్ల ను ప్రదర్శించి విద్యార్థులకు మరింత సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కీలక

# ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా చీమకుర్తి సి.ఐ., ఎం. సుబ్బారావు ఆధ్వర్యంలో చీమకుర్తి పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ (పేలుడు పదార్థాలు గుర్తించే జాగిలాలు చీత, మాగ్గీ) మరియు బాంబ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. చీమకుర్తి ఆర్టీసీ బస్టాండ్, ఆసుపత్రులు మరియు గ్రానైట్ ఫ్యాక్టరీల పరిసర ప్రాంతా లను కూడా డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ స్క్వాడ్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చీమకుర్తి సి.ఐ., ఎం. సుబ్బారావు మాట్లాడుతూ పోలీసులు



ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజలు కూడా పోలీ సులకు సహకరించాలని జిల్లా పోలీసులు కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా డయల్ 112 కాల్ చేయాలని సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కరించడంలో జవాబు దారీతనంతో వ్యవహరించాలి:ఎస్పీ



సూర్యప్రతినిధి బాపట్ల: ప్రజా సమస్యల పరిష్కారించడంలో జవాబుదారీ తనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 64 మంది అర్జీ దారులు వారి సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల నుండి భూవివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు ఇతర పలు సమస్యలపై వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా పోలీస్ అధికారులను హెచ్చరించారు. అర్జీలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు నమ్మొద్దు

### ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం లేదు – ఒంగోలు ఇసుక యార్డు వివరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ఇసుక యార్డులో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం లేదని, అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఒంగోలు ఇసుక యార్డు ఓ ప్రకటన ద్వారా స్పష్టం చేసింది. ఇటీవల కొన్ని వార్త పత్రికల్లో ఇసుక యార్డు వారి ప్రైవేట్ వ్యక్తులు అందిన కాడకి డబ్బులు వసూలు చేస్తున్నారని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. దళారుల కల్పిత ప్రచారం మా దృష్టికి వచ్చింది. మా దృష్టికి వచ్చిన తర్వాత మేము ప్రభుత్వం అధికారులకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఎవరైన దళారులు వినియోగదారుల దగ్గర నుండి అలా అధిక డబ్బు డిమాండ్ చేస్తే మీరు డైరెక్ట్‌గా ఇసుక యార్డు వారిని కాని ప్రభుత్వం అధికారులకి కానీ ఫిర్యాదు చేయగలరని సూచించారు. ప్రభుత్వం వారు నిర్ణయించిన ఇసుక యార్డు నందు అందరికి నెల్లూరు పెన్నా నది ఇసుక టన్నుకు 800 లభిస్తుంది. ప్రభుత్వం వారు నిర్ణయించిన రేటు 980 కంటె తకువ దరకే ఇక్కడ విక్రయించడం జరుగుతుంది. వినియోగదార్లు డైరెక్ట్‌గా ఇసుక యార్డ్‌ని కాని యార్డ్ ఫోన్ నెంబర్ 9989913898ని కాని సంప్రదించగలరని సూచించారు. దళారులని నమ్మి నాసిరకమైన ఇసుకని వాడకండి. ప్రభుత్వం వారు నిర్ణయించిన పెన్నా నది ఇసుకను వినయోగించుకోవాలని సూచించారు.

## గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని రథం బజార్లో వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైసీపీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంనికి ముఖ్యఅతిథిగా హాజరైన రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంటు పరిశీలకులు తుమ్మాటి మాధవరావు, అద్దంకి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, చీరాల సమన్వయకర్త కరుణం వెంకటేష్, పర్చూరు సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి, రేపల్లె సమన్వయకర్త ఈఊరు గణేష్, వేమూరు సమన్వయకర్త వరికుట్టి అశోక్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు చేజర్ల నారాయణరెడ్డి, మోదుగుల బసవ పున్నారెడ్డి, కె.వి.ప్రసాద్, మదన మోహన్ గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొప్పోలులో ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల







ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సోమవారం నగరంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా స్థానిక 9వ డివిజన్ కొప్పోలు రోడ్డు నందు శ్రీసాయి శ్రీనివాస ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 3వ డివిజన్ కరుణా కాలని నందు బండి శాంతి కుమార్ కుమారుని వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నుండి నగర పరిధిలోని పెళ్లూరు నందు నీలి వెంకాయమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్ల వెంట ఒంగోలు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ వెంకట్రావు, శ్రీహర్షిణీ విద్యా సంస్థల అధినేత రవి కుమార్, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ సమ్మెను ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

### సిఐటియు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేత



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రానైట్ ఫ్యాక్టరీలో యజమానుల సమ్మెను ప్రభుత్వం జోక్యం చేసుకొని విరమింప చేయాలని కోరుతూ సిఐటియు మరియు జిల్లా గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఒంగోలు గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రాయల్టీని తగ్గించి, రాయల్టీ వసూలు ప్రభుత్వమే చేయాలని ఆయన కోరారు. లీజు పొందిన ఏ ఎమ్మార్ ప్రైవేట్ సంస్థను రద్దు చేసి రాయల్టీని రాష్ట్ర ప్రభుత్వమే గతంలో లా వసూలు చేయాలని కోరారు. సమ్మె మూలంగా పనులు కోల్పోతున్న కార్మికులను ఆదుకోవాలని, వలస కార్మికులను గుర్తించి ప్రభుత్వం సాయమందించాలని కోరారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో దాదాపు 1200కు పైగా గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, దాదాపు 150 పైగా ఎడ్జ్ కటింగ్ యూనిట్లు ఉన్నాయని వాటిపై దాదాపు 20,000 మంది పైగా కార్మికులు, ఉద్యోగులు ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. యూనిట్లన్నీ ఈ ప్రాంత చిన్న, సన్న కారు రైతులు, నిరుద్యోగులు, ఇతరులు నడుపుతున్నవేనని తెలిపారు. ఎక్కువమంది వలస కార్మికులే పని చేస్తున్నారని రాజస్థాన్, ఒరిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్ స్థానికంగా వేలాదిమంది కార్మికులు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పనిచేస్తున్నారన్నారు. సమ్మె వలన వారికి పనులు లేక వారికి ఫ్యాక్టరీలు ఎప్పుడు తెరుస్తారో తెలియక కొంతమంది కార్మికులు సొంతప్రాంతాలకు తరలి వెళ్తున్నారని. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సమ్మెను నివారించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రానైట్ కటింగ్ అండ్ పాలు సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి.సుబ్బారావు, జిల్లా కోశాధికారి పి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి భారతదేశ సమగ్రతపై సనాతన దాడి

### నిరసన ప్రదర్శనలో దళిత నేత నీలం నాగేంద్రరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సుప్రీం కోర్టులోనే న్యాయవాది బూటు విసరడం భారతదేశ సమగ్రతపై సనాతన దాడి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి యత్నానికి నిరసనగా దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా నీలం నాగేంద్ర రావు మాట్లాడుతూ 71 సంవత్సరాల వృద్ధ సుప్రీం కోర్టు లాయర్ రాకేష్ కిషన్ ఆర్ఎస్ఎస్ భావజాలంతో చీఫ్ జస్టిస్‌పై బూటు విసిరి అవమానించారన్నారు. మధ్యప్రదేశ్ లోని ఖజురహో ఆలయ సముదాయంలో విష్ణు విగ్రహాన్ని పునరుద్ధరించాలని దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా సీజేఐ గవాయ్ వ్యాఖ్యలపై అసంతృప్తితోనే రాకేష్ కిషన్ బూటు విసిరారని ఢిల్లీ పోలీసులు చెప్పడాన్ని నాగేంద్ర తప్పుపట్టారు. తనను నిండు కోర్టులో అవమానించినా, చీఫ్ జస్టిస్ గవాయ్ లాయర్లను విచారణ కొనసాగించమని కోరటం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి ఉదాహరణ అన్నారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌కే కుల వివక్ష తప్పని ఈ దేశంలో సామాన్య దళితుడికేం రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌కు జరిగిన అవమానంపై దళిత బహుజనులు స్పందించాలని, ప్రధాని మోడీ ప్రకటన చెయ్యాలని నాగేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన మాదిగ, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, బాపట్ల జిల్లా ఎంఎస్పీఎస్ అధ్యక్షులు తేళ్ల జయరాజు, దళిత నాయకులు కాకుమాను రవి, పిల్లి మాల్యాద్రి, ఇట్టా కోటేశ్వర రావు, రూతమ్మ, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడు మృతికి నేతల సంతాపం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రటరీ కంచర్ల ఏసురత్నం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కొండ ఏఐటీయూసీ నాయకులతో కలసి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి మృత దేహంపై సీపీఐ జెండా కప్పి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఐ పార్టీ కార్యకర్తగా, ఏఐటీయూసీ నాయకులుగా గత 23 సంవత్సరాల నుంచి ఆయన ఎనలేని సేవలు అందించారన్నారు. అనంతరం ఏసురత్నం కుటుంభం సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ది బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్తి రెడ్డి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పమిడిబోయినా రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ముత్తి రెడ్డి నాగేశ్వరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాసి పైదయ్య, మామిడిబత్తుల అశోక్, ముఠా యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

సూర్య www.suryaa.com





## 'సూర్య' కథనానికి స్పందన

### రైతులకు ఎరువులు పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన రైతులు ఎరువుల కోసం గత పదిరోజులుగా నిరీక్షించగా ఆదివారం నేటి దినపత్రిక సూర్య దినపత్రిక నందు ఎరువుల కోసం ఎదురుచూపులు వార్త కథనంలో కనిగిరి ఏడిఏ,మండల వ్యవసాయ అధికారి చెప్పిన ప్రకారం సోమవారం ఉదయానికి గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేలా డిఏపి, యూరియా తెప్పించి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం పెదగోగులపల్లె రైతుసేవా కేంద్రం నందు వ్యవసాయ సిబ్బంది పలువురు రైతులకు యూరియా, డిఏపి బస్తాలు అందజేశారు. మండల టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ పునుగుపాటి రవికుమార్, రైతులు మాట్లాడుతూ గత పదిరోజులుగా ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు పడినట్లు రైతుల సమస్యలను తెలుసుకుని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. యూరియా పంపిణీ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దోనెపూడి సెక్టార్ సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు.సోమవారం దోనెపూడి 4 వ అంగన్వాడి కేంద్రంలో పోషక మాసోత్సవాలలో భాగంగా ఈసిసి ఈడే కార్యక్రమాలను అంగనవాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులను సమావేశపరచి పిల్లల ఎత్తులు బరువులు తీసి గుర్తించి ఏ వయసుకు ఎంత బరువు ఉండాలో తల్లులకు వివరించారు. ఆటపాటలతో కూడిన అభినయ గేయాలను చెప్పించటం,మార్కెట్లో కూరగాయలు కొంటున్నట్లు తదితర అంశాలపై పిల్లలు చేసిన అభినయాలను తల్లిదండ్రులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శకుంతల,సౌభాగ్య లక్ష్మి,రాజ్యలక్ష్మి, సంధ్య,బసవపూర్ణ,తల్లులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు టి.సుబ్బారాయుడు, డి.నాగసుభాష్, దనేంకుల నాగసుబ్బారావు స్వంతఖర్చులతో క్రీడాదుస్తులు, ఆటల పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులకు గుర్తింపు ఉండేలా క్రీడాదుస్తులు క్రీడా పరికరాలు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి- ఇందూ జ్ఞాన వేదిక నరసరావుపేట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను మండలంలోని ఈదర, భీమవరం, కొమ్మువరం, బొప్పూడివారిపాలెం గ్రామాల్లో సోమవారం ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత, ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచారం ఇంటింటా చేయడం జరిగినది. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల వివరమే భగవద్గీత లో ముఖ్య మైన జ్ఞానం అని తెలిపారు.. దసరా పండగ అంతరార్థం దశ అం టే పది అని, 'ర' అంటే నశింప జేయడం అని అర్థం ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రి యాలను యోగ మార్గంలో నశింప జేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయిం చడమే దశరా పండుగ అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గ్రంథాలలో వ్రాశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసి ద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక- నరసరావుపేట కమిటీ అధ్యక్షుడు, సభ్యులు ఘడియం పెద్దరెడ్డి, ఎలిశెట్టి రమేష్, పగడాల రామయ్య, కోఫూరి చిన్న వెంకటేశ్వర్లు, ఒంటెపులి మస్తాన్, కుంచాల చిన్నవెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు దోర్నాల విద్యార్థి ఎంపిక

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్:స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భుమాని నాగరాజు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విలు విద్య పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. గత నెల (సెప్టెంబర్) 15.వ. తేదీన ఒంగోలు ఏ.బి.ఎం.హైస్కూల్ క్రీడా ప్రాంగణం నందు జిల్లా స్కూల్ గేమ్స్ అధ్యక్షులు , సెక్రటరీ పర్యవేక్షణలో ఈ ఎంపిక కార్యక్రమం జరిగినది. రాష్ట్రస్థాయి వేదిక విలు విద్య ఛాంపియన్షిప్ పోటీలు ఈ నెల10,11,12 తేదీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నగరంలో జరుగుచున్న రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడా పోటీలకు ఎంపికైన బి. నాగరాజు ప్రాతినిధ్యం వహించున్నారు. అభినందన కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం - పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్, జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్. అనసూయ దేవి, స్టాఫ్ సెక్రటరీ షేక్ రహమత్, టి. వెంకట శివ, షేక్ అబ్దుల్ సలాం, డి.పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె.శిరీష రాణి, షేక్. మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె. ఆవులయ్య, కె. ప్రసాద్ (ఆర్ట్), ఎం.అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ (ఐ.టి), టి.నరేష్ (అగ్రికల్చర్), యం.కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది బి.సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి. సౌమ్య , జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతిభను కనబరిచిన క్రీడాకారుడు బి.నాగరాజును, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌ను పి.రామా నాయక్‌ను, హెచ్.రామా నాయక్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఏపీఎస్ఆర్టీసీ నందు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులను తొలగించడం సరికాదని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సోమవారం లేబర్ ఆఫీసర్ రామలింగారెడ్డికి ఏఐటియుసి మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు .కనీస నిబంధనలను పాటించకుండా వారిని విధుల నుంచి ఎలా తీసేస్తారని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే ధర్నా చేపడతామని వారు తెలిపారు.కార్మికులను బెదిరింపు ధోరణిలో వారిని విధుల నుండి తొలగించిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కుటుంబ బాసటగా ఉంటున్న మహిళలను ఆర్టీసీలో స్లీపింగ్ వర్క్ చేస్తున్న వారిని, సూపర్వైజర్‌గా పనిచేస్తున్న దమ్ము శ్రీను అకారణంగా తొలగించారని ఇది సరైన విధానం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, దళిత సంఘం నాయకులు శాంతరాజు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, దార కొండయ్య, జొన్నలగడ్డ ధర్మేంద్ర, బాధితులు సాలమ్మ, పద్మ, సిహెచ్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.





## హనుమారెడ్డికి అభినందనల వెల్లువ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా వెన్నా హనుమారెడ్డిని ఇటీవల పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హనుమారెడ్డి నివాసంలో ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. సోమవారం పెద్దనాగులవరం గ్రామ వైసిపి నాయకులు మాజీ డీలర్ ఏడుకొండలు, చాడ రమణారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిన్నబాబు, వెంకటేశ్వర్లు, ఓ.వీరాస్వామి, డీ.శ్రీను తదితరులు ఆయనను శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా హనుమాన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనను గుర్తించి ఈ అవకాశం ఇవ్వడం ఆనందకరమన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. 2029లో జరగబోయే ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎంని చేయడమే తన లక్ష్యమన్నారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## చిన కోటయ్యకు లలిత్‌సాగర్ ఘన నివాళి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపాటివారిపాలెం గ్రామ టిడిపి నాయకులు కోట చిన కోటయ్య ఇటీవల స్వర్గస్తుకాగా సోమవారం కీ.శే కోట చిన కోటయ్య పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై కీ.శే కోట చిన కోటయ్య చిత్రపటానికి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యకర్త కార్యదర్శులు మానం రమేష్ బాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, కొర్రపాటివారిపాలెం గ్రామ సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి - రామయ్య, కైపు రామకోటిరెడ్డి, క్లస్టర్ నాగార్జున రెడ్డి, పిన్నిక రమేష్, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి కూటమి నాయకులు, శ్రేణులు ఉన్నారు.



## ప్రతి పౌరుడు పన్నులు చెల్లించి దేశాభివృద్ధికి తోడ్పడాలి

పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి పౌరుడు పన్నులు చెల్లించి దేశాభివృద్ధికి తోడ్పడాలని సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు అన్నారు. ప్రజల్లో పన్నుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు పట్టణ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్ పై అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ షాపు యజమానులకు పాంప్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పందిటి హరీష్, ఎంపీడీవో బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, కొండిశెట్టి రమణయ్య, నాయబ్ రసూల్, మోబినా మౌలాలి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దేవకికి శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పదవికి వన్నె తెచ్చే దేవకి కనిగిరి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా నియమితులైన వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లను ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కోట హనుమంతరావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ దేవకి వెంకటేశ్వర్లుకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఏ పదవిని కట్టబెట్టి నా ఆ పదవికి దేవకి వెంకటేశ్వర్లు వన్నెతెస్తారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట హనుమంతరావు మిత్రులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ముందస్తు ముమ్మర తనిఖీలు

## ఒంగోలు, చీమకుర్తి ప్రాంతాల్లో డాగ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కీలక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. సోమవారం ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఒంగోలు, చీమకుర్తి పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ (పేలుడు పదార్థాలు గుర్తించే జాగిలాలు బీత, మాగ్గీ) బాంబ్ స్క్వాడ్ బృందాలతో పాటు స్థానిక ఒంగోలు, చీమకుర్తి పోలీస్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ పార్సిల్ పాయింట్, ఓల్డ్ మార్కెట్ సెంటర్, కర్నూల్ రోడ్, నెల్లూరు బస్టాండ్ పరిసరాల్లో ఉన్న డార్మిటరీలు, అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు, లగేజీలు, పార్కింగ్ ప్రదేశాలను తనిఖీ చేశారు. ఇదే విధంగా చీమకుర్తి ఆర్టీసీ బస్టాండ్, ఆసుపత్రులు, గ్రానైట్ ఫ్యాక్టరీల పరిసర ప్రాంతాలను కూడా డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా డయల్ 112 కాల్ చేయాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యమన్నారు. ఈ తనిఖీలో చీమకుర్తి సిఐ సుబ్బారావు, ఒంగోలు టాస్క్ ఫోర్స్ ఎస్సై చెంచయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.







## 8న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 8వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 3 గంటలకు స్థానిక రామ్ నగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 4 గంటలకు ఒంగోలులో గుంటూరు రోడ్డులోని ఏ1 కన్వెన్షన్ హాలులో జరుగు రాచగర్ల వెంకటరావు చైర్మన్‌గా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు తదితర నాయకులతో కలిసి పాల్గొంటారని తెలియజేశారు.

## 8న ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్‌గా రాచగర్ల వెంకట్రావు ప్రమాణస్వీకారం

**మొదటి పేజీ తరువాయి** వద్ద నుండి ఏ1 కన్వెన్షన్ హాల్ వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. ఈ ర్యాలీకి, ప్రమాణస్వీకారానికి టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాచగర్ల వెంకట్రావు దామచర్ల వెంటే నడిచారు. పార్టీ కష్టకాలంలో కూడా వెంకట్రావు పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ రోజున కూటమి పాలనలో శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆశీస్సులతో ఏఎంసీ చైర్మన్‌గా రాచగర్ల వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రమాణస్వీకారానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం, జిల్లా మంత్రులు డా. డోల శ్రీబాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, శాసన సభ్యులు, ప్రముఖులు రానున్నట్లు తెలిపారు.

# 'స్వచ్ఛ ఆంధ్ర' మనందరి బాధ్యత

**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. ఇతరులకు ఆదర్శంగా ఉండేందుకే ఈ అవార్డులను ప్రకటించినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ప్రకటించారు. స్వచ్ఛత, పరిసరాల శుభ్రతపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మేయర్ గంగాడ సుజాత, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, ఒడా చైర్మన్ షేక్ రియాజ్‌లు అవార్డులు పొందిన వారిని అతిథులు సత్కరించారు. స్వచ్ఛత, స్వర్ణాంధ్ర ఆవిష్కరణపై ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు రచన, గాయకుడు నూకతోటి శరత్ స్వర కల్పన చేసిన పాటను కలెక్టర్, ఇతర అతిథులు ఆవిష్కరించారు. అవార్డులు పొందిన చీమకుర్తి మండలం ఆర్.ఎల్.పురం గ్రీన్ అంబాసిడర్ కడియం రాజమ్మ, సార్థ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆర్.సునీల్, ఎర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.ఎడిదయ్య, మార్కాపురం మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీపార్వతి, కొత్తపట్నం మండల ఏపిఎం విజయకుమారి తమ అనుభవాలను పంచుకున్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకర్షించాయి. మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, అధికారులు పాల్గొన్నారు.







# ప్రజలంటే అంత చులకనా...

**మొదటి పేజీ తరువాయి** విజయజ్యోతిలతో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులు మరలా రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్య పరిష్కారం అయిన తరువాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా.. లేదా.. అనే విషయాన్నీ అధికారులు స్వయంగా ఫోన్‌చేసి తెలుసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి కచ్చితంగా సంబంధిత శాఖకు సంబంధించిన జిల్లా అధికారి రావాలని, ఏదైనా కారణాల వలన వారు రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకుని సెకండ్ లెవెల్ అధికారి రావల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



# అన్ని శాఖల సమన్వయం అభినందనీయం

**మొదటి పేజీ తరువాయి** ప్రాధాన్యతగా తీసుకుని లక్ష్యాల సాధన దిశగా ముందుకు వెళ్లమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పనిచేశారని ఆయన ప్రశంసించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో కెపిఐస్ పక్కాగా అమలు జరుగుతుందని తెలిపారు. అవార్డులు సాధించేలా కృషిచేసిన క్లాప్ మిత్రులను సన్మానించుకోవడం శుభపరిణామం అన్నారు. స్వాతంత్ర్యం కంటే పారిశుద్ధ్యం ముఖ్యమని, పరిసరాల పరిశుభ్రతతోనే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, అప్పుడే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని గాంధీజీ మాటలను ఆయన మననం చేసుకున్నారు. రానున్న రోజుల్లో బాపట్ల జిల్లా అన్ని రంగాలలో రాష్ట్రంలోనే తృతీయ స్థానంలో నిలవాలన్నారు. ఇందుకోసం అధికారులు, ఉద్యోగులంతా కృషి చేయాలన్నారు. ప్రజా ఉద్యమంగా మారిన పరిశుభ్రతను ముందుకు తీసుకెళ్లామని కలెక్టర్ చెప్పారు.

వైద్య ఆరోగ్యశాఖ, పర్యావరణం, రవాణా, పరిశ్రమలు, గ్రామీణ అభివృద్ధి అధికారులను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. వ్యర్థాలను వనరులుగా మార్చడం, పరిశ్రమలలో పచ్చదనం సమర్థంగా అమలు చేయడం సంతోషదాయకమన్నారు. ఆరోగ్యకరమైన పోటీలో జవాబుదారీతనంతో అధికారులు చక్కగా పనిచేశారని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులను అవార్డులతో ప్రశంసించడం ద్వారా వారిలో స్ఫూర్తి నింపుతున్నామన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయి స్వచ్ఛత అవార్డు సాధించడం అభినందనీయమన్నారు.










జిల్లాలో వివిధ రంగాలకు 49 అవార్డులు లభించడం సంతోషదాయకం అన్నారు. మీరంతా పరిశుభ్రమైన బాపట్ల జిల్లాకు రూపశిల్పులుగా ఉన్నారని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా ఎఫ్ఎస్ టిపిలు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. 146 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గాంధీజీ స్ఫూర్తితో పారిశుద్ధ్య కార్యక్రమాలు జిల్లాలో సమర్థంగా నిర్వహించామని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్‌ఓ జి.గంగాధర్‌గౌడ్ తెలిపారు. ఆదర్శమైన జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దడానికి యంత్రాంగం కంకణబద్ధులై ఉండడం శుభ పరిణామం అని బుడా చైర్మన్ చలగాల రాజశేఖర్‌బాబు తెలిపారు. సమాజం పరిశుభ్రంగా ఉండడానికి నిత్యం కష్టపడే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం అభినందనీయమన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలతో పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతని స్తోందన్నారు.





పరిశుద్ధ కార్యక్రమాల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగడం సంతోషదాయకమని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు తెలిపారు. సమాజం కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని సంకల్పించడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరుపరిచి, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతకు పెద్దపీట వేసిందని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం సంతోషదాయకమన్నారు. చెత్తను తొలగించే విధానానికి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పేరుతో సమర్థంగా నిర్వహించిందన్నారు. విశేషంగా పనిచేసిన కార్మికులను సన్మానించడం సంతోషదాయకం అన్నారు. గాంధీజీ కలలకన్నా స్వచ్ఛభారత్ వైపు కేంద్రం అడుగులు వేస్తుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.వెంకటరమణ తెలిపారు. పరిసరాల బాగుంటే, ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని భావించి రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించిందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న శ్రీనివాసరావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు జిల్లాలో బాగా జరిగాయన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచేవారిని సన్మానించడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, డిపిఓ ప్రభాకర్ రావు, వివిధశాఖల జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# పాలన సౌలభ్యాన్ని బాపట్లలో ఏర్పాటు చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: పరిపాలన సౌలభ్యాన్ని బాపట్లలోనే ఏర్పాటు చేయాలని పలువురు నేతలు కలెక్టర్ వినోద్ కుమార్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు బాపట్ల జిల్లా కలెక్టర్‌ను కలిసి గుంటూరులో ఉన్న పరిపాలన విభాగాన్ని బాపట్ల జిల్లా కేంద్రానికి కేంద్రీకరించాలని సోమవారం కోరారు. భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ప్రకటించి మూడేళ్ల గడిచిన బాపట్ల జిల్లాలో పరిపాలన వ్యవస్థ ఇంకా పూర్తిగా స్థాపించబడలేదని అన్నారు. పేరుకే జిల్లా ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ముఖ్య శాఖల అధికారి కార్యాలయాలు ఇప్పటికీ గుంటూరులోనే కొనసాగంతడంట స్థానిక ప్రజల్లో అసంతృప్తికి దారి తీస్తుందన్నారు. జిల్లా ఏర్పాటైన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పూర్తిస్థాయి కలెక్టరేట్, బాపట్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కొచ్చర్ల వినయ్ రాజు డిమాండ్ చేశారు.



## బస్టాండ్ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల ముందుకు రావాలి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి బస్టాండ్ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల ముందుకు రావాలని పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మౌలిక వసతుల సదుపాయాల కల్పనలో భాగంగా పొదిలికి చెందిన హబీబుల్లా ఫౌండేషన్(యమ్.కరీ ముల్లాబేగ్, మీరా బేగ్)500 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకును ఏర్పాటుచేసి, నిరంతరం ప్రయాణికుల దాహార్తిని తీర్చేవిధంగా శుద్ధజలా(మినరల్ వాటర్)న్ని అందించాలనే కృతనిశ్చయంతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్ పాల్గొని రిబ్బన్ కట్చేసి ప్రారంభించారు. బస్టాండు అభివృద్ధికి ఇలాంటి స్వచ్ఛంద సేవాసంస్థలు ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, కపురం శ్రీనివాసరెడ్డి ఆర్టీసీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మున్నంవారిపాలెం రైతు సేవా కేంద్రాంలో సోమవారం గ్రామ వ్యవసాయ ఆధికారి డి.మోబినా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు రైతులకు యూరియా పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా విఎఎ మాట్లాడుతూ మున్నంవారిపాలెం ఏరియాలోని వరి, ఇతర పంటలు సాగుచేసే రైతుల కోసం 9.9 టన్నుల యూరియా రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని, కావలసిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం తెచ్చి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు కుక్కల వెంకటేశ్వర్లు రెడ్డి, కోకి శ్రీనివాసరెడ్డి, పలపట్ల శ్రీనివాసరెడ్డి,కోకి కేసవ, అశోది నారపరెడ్డి, నిద్ర మల్లిఖార్జున రెడ్డి, కుక్కల నాగిరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎస్.కొత్తపల్లి వద్ద నేడు బైక్ -108 వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతి చెందిన యువకులు దోర్నాల మండలం రామచంద్రకోటకి చెందిన బొమ్మనబోయిన కొండల రాజు (18), ధనంకుల లక్ష్మయ్య (23)గా స్థానికులు గుర్తించారు. మార్కాపురం వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్వాములకు అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: అంకాలమ్మ దేవస్థానంలో మాలలు ధరించిన స్వాములకు సంక్రాంతి నెలవరకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు కర్నా రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ నిత్య అన్నదానమును భక్తుల సహకారంతోటి సంక్రాంతి వరకు అన్ని మాలలు ధరించిన మాలాధార స్వాములకు మధ్యాహ్నం 11: 30 గంటలనుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అన్నదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానము నిర్మాణ దశలో ఉందని,దీని ఫలితంగా అంకాలమ్మ దేవస్థానంలో మాలలు ధరించినస్వాములకు నిత్యా అన్నదానమును ఏర్పాటు చేసినట్లు రమణారెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ దేవస్థానంలో శివుని విగ్రహము, అయ్యప్ప స్వామి విగ్రహాలను, వినాయక స్వామి విగ్రహమును ఏర్పాటు చేసేందుకు భవనాలు నిర్మాణా దశలో ఉన్నాయని, నిర్మాణ కొరకు దాతలుఆర్థిక సహాయ సహకారాలు అందించాలని రమణారెడ్డి కోరారు.

## నాబార్డు పథకాల సేవలపై అవగాహన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు పి.ఎ.సి.ఎస్ నందు నాబార్డ్ సౌజన్యముతో స్వచ్ఛత పచ్చదనం కార్యక్రమములో భాగంగా పీడీసీసీ బ్యాంకు వారితో కలసి సొసైటీ ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిఢీయం రవికుమార్ పీడీసీసీ బ్యాంకు ఎ.జి.యం ఎం.శైలజ పాల్గన్నారు. అనంతరం సొసైటీ ప్రెసిడెంట్ మేదరమెట్ల వీరానారాయణ అధ్యక్షతన నాబార్డ్ కల్పిస్తున్న వివిధపథకాల గురించి అవగాహన కార్యక్రమం లో నాబార్డ్ డిడియం నాబార్డ్ ద్వారా గ్రామీణ ప్రాంత రైతులకు అందిస్తున్న వివిధరకాల పథకాలు సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటి ప్రెసిడెంట్ వీరానారాయణతో పాటు సొసైటీ పాలకవర్గ సభ్యులు పీడీసీసీ బ్యాంకు ముండ్లమూరు బ్రాంచ్ నోడల్ ఆఫీసర్ ఎం.శైలజ మేనేజర్ వీరరాఘవులు, ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సొసైటి సీఈఓ సోమేపల్లి వెంకటేశ్వర్లు మండలములోని అన్ని సొసైటీల సీఈఓలు సిబ్బంది, సొసైటి పరిధిలోని గ్రామాలైన ముండ్లమూరు, వేంపాడు, నాయుడిపాలెం తమ్మలూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం సమాజం సంఘటితం కావాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: దేశ రక్షణలో భాగస్వాములను చేసే దానికి సమాజాన్ని సంఘటితం చేయాల్సిన బాధ్యత ప్రతి సంఘ కార్యకర్తపై ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు స్థానిక నరసింహ దేవాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ కె విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా సంపర్క ప్రముఖ్ కాలం రాజు రామకృష్ణ అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విభాగ్ కార్యచరణ్ బాబు జిల్లా కార్యవాహ విశ్వేశ్వరరావు లు మాట్లాడుతూ ఆనాడు 29- 7 -1925న డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గే స్థాపించిన ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుందని తెలియజేశారు. రాష్ట్రీయ స్వయంసేవ సంఘం దేశభక్తి, మాతృభూమి, జాతీయ సమైక్యత, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందని, నేడు సమాజంలో పతనమైన వ్యక్తుల వ్యక్తి నిర్మాణానికి, సంఘటితం కానీ సమాజాన్ని సంఘటితం చేయడానికి, గ్రామ గ్రామాన సంఘ కార్యక్రమాలు, శాఖ నిర్వహణ లక్ష్యంగా ముందుకు కదులుతుందని తెలియజేశారు. పంచ పరివర్తన లక్ష్యంగా సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధం, చట్టానికి లోబడి ఉండటం, పర్యావరణాన్ని పరిరక్షించడం, స్వదేశీ భావన కలిగి ఉండి, సంఘ పెద్దలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా, దేశ రక్షణలో భాగస్వాములు కావటానికి అందరం కలిసికట్టుగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, సంఘ ప్రముఖులు, గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్, డ్రగ్స్‌పై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల హైస్కూల్ నందు రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్, డ్రగ్స్‌పై సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రావు మాట్లా డుతూ ప్రతి విద్యార్థి ఎయిడ్స్, డ్రగ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ఎవరు ఈ వ్యాధులుకు గురి కాకుండా ఉండాలని, మత్తు మందులకు అలవాటు పడకూడదని, ఒక్కసారి అలవాటు పడితే జీవితము చిన్నభిన్నం అవుతుందని, ఇలాంటి వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని తెలిపారు. స్థానిక లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతు హెచ్ఐవి అనేది ఒక వైరస్ అని ఇది ఒకరి నుండి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుందని, వ్యాధికి గురి కాకుండావుండాలని ప్రభు త్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.శోభన్ బాబు, సుబ్బారెడ్డి, యంవి,నారాయణ, ఆరోగ్య సిబ్బంది మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## జీఎస్టీపై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హస్నానబాద్ గ్రామంలో 214 బూతు నందు క్లస్టర్ 8 కో కన్వీనర్ ఈదర మల్లయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చాలా వస్తువులపై నిత్యవసర సరుకుల పై జీఎస్టీని తగ్గించారు. చాలామంది వినియోగదారులకు జీఎస్టీ తగ్గిన విషయం పెద్దగా తెలియకపోవడంతో సోమవారం ఆ గ్రామంలో ఇంటింటికీ తిరిగి జీఎస్టీ మేలును ఒక్కరికి వివరించారు. ఏడాది పాలనలో 80శాతం పైగా హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వంది. సామాన్యులకు ఊరట నిచ్చేలా కేంద్ర ప్రభుత్వం చాలా వస్తువులపై నిత్యవసర సరుకులపై జీఎస్టీని తగ్గింపుతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతుందని ఇంటింటికి వెళ్లి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి వివరించటం జరిగింది. గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



## రేనాటి వీరుడు వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రేనాటి పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన సైన్యాధిపతి వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమం చిన్నగంజాం మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మున్నం వెంకట నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మేడికొండ సునీల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాటి ఏడుకొండలు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండూరి గోవింద, నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షులు మార్కాపురం వెంకటరామారావు, మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పాదర్తి ప్రకాష్, గుమ్మడి ఉమాశంకర్ రెడ్డి, ఆసోది సూర్యనారాయణరెడ్డి, పఠాన్ బాబు, షేక్ సైదా, సాయి మహేష్ పాల్గొన్నారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కలసిన గాండ్లపర్తి



హనుమంతుని పాడు, మేజర్‌న్యూస్: మాజీ శాసన సభ్యులు, వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని విజయవాడ ఏసీబీకోర్టు ప్రాంగణంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పెండ్లికుమారుని ఆశీర్వదించిన కదిరి పార్ధసారధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం పామూరు పట్టణంలో పట్టణానికి చెందిన ప్రముఖులు, పట్టణ వైసిపి అధ్యక్షుడు షేక్ చాంద్ బాషా కుమారుడు మహమ్మద్ హుస్సేన్ వివాహ వేడుకల్లో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి పాల్గొని పెండ్లికు మారుని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారధి, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, ఖాసిం బాషా, కన్నయ్య, పవన్, రాహుల్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



## నూతన చెక్ పోస్టులు ఏర్పాటు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం మండలం పరిధిలోని సోమవారం వెదుళ్ళపల్లి హైవే సెంటర్లో, మార్కెట్ యార్డ్ దగ్గర నూతన చెక్ పోస్టలను బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. బాపట్ల ప్రాంతంలో మరింత భద్రతతో ఉండేందుకు ఇటువంటి చెక్పోస్టులు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు, డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో శ్రామికులు ఈ-కేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం మండలంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని గుర్తింపు (జాబ్)కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ–కేవైసి చేయించుకోవాలని ఏపీవోలు యం.శైలజ, నాగేశ్వరరావులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ–కేవైసి ప్రక్రియ ద్వారా ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకత మెరుగుపరిచి, కూలీలకు నేరుగా చెల్లింపులు అందేలా,నకిలీ కూలీలు తొలగి ంచడంతో పాటు ఎటువంటి అవకతవకలకు తవు లేకుండా, లబ్ధిదారులకు ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంక్ ఖాతాల్లో నిధులు జమ అవుతాయని తెలిపారు. నిజంగా అర్హులైన కూలీలకు మాత్రమే నిధులు అందుతాయని తెలిపారు. ప్రతి కూలీ పని ప్రదేశంలో ఉండే విధంగా కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంతో ఇక నుండి ఉపాధి హామీ పథకం ద్వారా పని కోరే ప్రతి శ్రామికుడు తప్పనిసరిగా ఈ–కేవైసి పూర్తి చేసుకోవాలని తెలిపారు. అలా చేయని పక్షంలో పని కల్పించటం కుదరదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఉన్న ఉపాధి హామీ సిబ్బంది తమ పరిధిలో ఉన్న ఉపాధి కూలీలకు ఈ–కేవైసి చేసే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

## చోరీ కేసులో నిందితుడికి జైలు శిక్ష

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో మోటార్ సైకిల్ చోరీ కేసులో నిందితుడు ఒంగోలు జయప్రకాష్ కాలనీకి చెందిన మూటా నవీన్ అలియాస్ శామ్యూల్ కు ఒంగోలు ఎక్సైజ్ కోర్టు స్పెషల్ మ్యాజిస్ట్రేట్ ఎస్.కోమలి వల్లి నేరం రుజువైనందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్షను విధించారు. సంతనూతలపాడు ఎస్ఎస్సి కాలనీ సమీపంలో మందాడి సత్యనారాయణ అనే వ్యక్తికి చెందిన మోటార్ సైకిల్ ను ఆగస్టు 14, 2022 సంవత్సరం తన ఇంటి ఆవరణలో ఉన్న దీనిని అపహరించుకుపోయినట్టు సదరు బాధితుడు ఫిర్యాదు మేరకు సంతనూతలపాడు ఏ ఎస్ ఐ. జి. వెంక ట్రావు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఏపీ 27. బిజీ. 3403 హీరో హెచ్ ఎఫ్. డీలక్స్ మోటార్ సైకిల్ చోరీకి గురైనట్టు బాధితుడు సత్యనారా యణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సంతనూతలపాడు పోలీసులు ఆగస్టు 18,2022 సంవత్సరం నిందితుడు మూటా నవీన్ ను అరెస్ట్ చేసి కోర్టు కు ఆధారపరచగా అప్పట్లో న్యాయమూర్తి రిమాండ్ విధించారు. సదరు కేసు విచారణలో కొనసాగుతున్నది. సదరు కేసులో సంతనూతలపాడు సబ్ ఇన్స్పె క్టర్ వేజెండ్ల అజయ్ బాబు పర్యవేక్షణలో అప్పటి కోర్టు కానిస్టేబుల్ కే. వెంక ట్రావు సాక్షులను సకాలంలో హాజరు పరిచి నిందితుడికి శిక్ష పడడంలొ క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రాసిక్యూషన్ తరఫున కె..శ్రావణ్ కుమార్ వాదించారు. నిందితునికి శిక్ష పడడంలో క్రియాశీలక పాత్ర పోషిం చిన సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, సంతనూ తలపాడు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఈ సందర్భంగా ప్రత్యేకం గా అభినందించారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి

సూర్య ప్రతినిధి బాపట్ల





కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పిజిఆర్ ఎస్‌లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. మండల స్థాయిలో పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను నూరు శాతం నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చే సమస్యలను అధికారులకు ఈ ఆఫీస్ ద్వారా పంపడం జరుగుతుందని, వారు ఆ సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరించాలని, సంబంధిత ఫోటోలను, వీడియోలను ఈ ఆఫీస్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కాల్ సెంటర్లో (1100) నమోదైన అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలను పరిష్కారంలో అధికారులు వేగంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, ఇంచార్జ్ పిడి డిఆర్డిఏ లవన్న, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గింపుపై ఏడి రఘునందన్ ఆధ్వర్యంలో ర్యాలీ




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రో లు మండల ఐలవరం గ్రామంలో నేతన్నలతో కలసి బాపట్ల జిల్లా టెక్స్టైల్స్ అసిస్టెంట్ డైరెక్టర్(ఏడి) రఘునందన్ సూపర్ జిఎస్టి.సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు.ఏడి రఘునందన్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుకు అనుగుణంగా నేతన్న లకు నూలు తక్కువ ధరకు లభించడం కాకుండా నిర్వహణ వ్యయంలో కూడా మార్పులు సంభవి స్తాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అంతేగాక తక్కువ ధరలకు వస్త్రాల క్రయ విక్రయాలు జరుగుతాయని, తద్వారా మానవ జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని తెలిపారు.సమావేశ అనంతరం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాచర్ల నాగరాజు,దీపాల శివ ప్రసాదు,బీసీ సెల్ నాయకులు పులిమి డోలా శివకుమార్, డోకుపర్తి గోపాలరావు,మాచర్ల సత్యనారాయణ, మాచర్ల నాగేశ్వరరావు,చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## 'సూర్య' కథనానికి స్పందన

### – రైతులకు ఎరువులు పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన రైతులు ఎరువుల కోసం గత పదిరోజులుగా నిరీక్షించగా ఆదివారం నేటి దినపత్రిక సూర్య దినపత్రిక నందు ఎరువుల కోసం ఎదురుచూపులు వార్త కథనంలో కనిగిరి ఏడిఏ,మండల వ్యవసాయ అధికా రి చెప్పిన ప్రకారం సోమవారం ఉదయానికి గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేలా డిఏపి, యూరియా తెప్పించి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం పెదగోగులపల్లె రైతుసేవా కేంద్రం నందు వ్యవసాయ సిబ్బంది పలువురు రైతులకు యూరి యా, డిఏపి బస్తాలు అందజేశారు. మండల టిడిపి నాయ కులు, మాజీ సర్పంచ్ పునుగుపాటి రవికుమార్, రైతులు మాట్లాడుతూ గత పదిరోజులుగా ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు పడినట్లు రైతుల సమస్యలను తెలుసుకుని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎరువులు అం దుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. యూరియా పంపిణీ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## నేడే త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయ గిరి ప్రదక్షణ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచం లోనే స్వయంభుగా వెలసిన సుప్రసిద్ధమైన ఏకైక శిలా శ్రీ చక్రంపైరాక్షస శివ భక్తులు నిర్మించిన ఏకైక శివాలయం త్రిపురాంతక శివాలయం. ఈ క్షేత్రం నుండి ప్రతి పౌర్ణ మీ రోజున తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం లో జరిగే గిరిప్రదక్షిణ మాదిరి త్రిపురాంతకం క్షేత్రంలోని శ్రీ త్రిపురాంబా సమేత త్రిపురాం తకేశ్వర స్వామి వారి ఆలయం చుట్టూ ఒక ప్రదక్షిణ చేస్తే అరుణాచలంలో మూడు ప్రదక్షి ణలు చేసినంతగా పుణ్య ఫలముఉంటుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం దీంతో ఈ త్రిపురాం తకేశ్వర స్వామి వారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయగలిగిన వారు ఉదయం 8 గంటల ఒక్క నిమిషం నుండి ఆలయానికి తూర్పు ముఖ ద్వారం గల మెట్ల దగ్గర నుండి ప్రదక్షణ జరుగు తుందని శివ భక్తులు తెలిపారు. అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అంటూ శివనామస్మర ణతో ఆ మంత్రాన్ని పటిస్తూ ప్రదక్షిణ చేస్తే ఎంతో బయలుదేరుతుందని అందుకు మన త్రిపురాంతకేశ్వర స్వామి కనుక భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులు ధరించి శివనామ స్వర్ణతో ఈ స్కందగిరి లేదా అరుణాచల గిరి అని పిలవబడే ఈ క్షేత్రం చుట్టూ పౌర్ణమి రోజున ప్రదక్షిణ చేస్తే కోరిన వారికి కొంగు బంగారం కోరిన ఫలితం లభిస్తుందని యుగాల నుండి పెద్దలు చెబుతున్న మాట. అందుకు భక్తులంతా సాంప్రదాయమైన భక్తితో ప్రదక్షణ చేయాలని శివ భక్తుల కోరారు. ఈ సందర్భంగా గిరి పరిరక్షణ చేసిన భక్తులకు మిధున కుల గోత్రం పరిమి వెంకట చంద్రశేఖర్. కొల్లా ధనుమంతరావు ముదినోళ్ల గోత్ర వనిపెంట వెంకటరెడ్డి లతోపాటు మజ్జిగ దాతలు సంఘం సాంబిరెడ్డి కుటుంబ సభ్యులు ఈ వితరణ అందజేస్తారని, భక్తులంతా ఈ మాసంలో పౌర్ణమి రోజున జరిగే గిరిప్రదక్షిణ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని స్థానిక శివ భక్తులు విద్యుత్ చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దోనెపూడి సెక్టార్ సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు.సోమవారం దోనెపూడి 4 వ అంగన్వాడి కేంద్రం లో పోషక మాసోత్సవాలలో భాగంగా ఈసిసి ఈడే కార్యక్ర మాలను అంగనవాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులను సమావేశపరచి పిల్లల ఎత్తులు బరువులు తీసి గుర్తించి ఏ వయసుకు ఎంత బరువు ఉండాలో తల్లులకు వివరించారు. ఆటపాటలతో కూడిన అభినయ గేయాలను చెప్పించటం,మార్కెట్లో కూర గాయలు కొంటున్నట్లు తదితర అంశాలపై పిల్లలు చేసిన అభినయాలను తల్లిదండ్రులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శకుంతల,సౌభాగ్య లక్ష్మి,రాజ్యలక్ష్మి, సంధ్య,బసవపూర్ణ,తల్లులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు టి.సుబ్బారాయుడు, డి.నాగసుభాష్, దనేంకుల నాగసుబ్బారావు స్వంతఖర్చులతో క్రీడాదుస్తులు, ఆటల పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులకు గుర్తింపు ఉండేలా క్రీడాదుస్తులు క్రీడాపరికరాలు అందజేయడం అభినందనీయమని తెలిపి దాతలకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, దాతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.